
# నిషా వదిలిపోయింది!



రచన; మాస్టర్ రవి

'ఏయ్ ఏయ్‌రా... ...సూత్తావేరా...షుక్కాయ్...' అనగానే పక్కనే వున్న కుక్క 'భౌంయ్'మంటూ అరిచింది.

'ఛ...నయ్యాల' అనుకుని, తూలిపడబోయి, వూగిపోతూ, మళ్ళా నడక సాగించాడు సూరిగాడు.

చల్లగాలి రివ్వున తగలడంతో మళ్ళా హుషారొచ్చింది వాడికి.

'ఎయ్...ఎయ్‌రా... సూత్తావేరా...షుక్కాయ్... ఎయ్‌రా...' పాట ఆపి, తనుకూడా ఆగి, దూరంగా కనిపిస్తున్న తన గుడిసెకేసి చూశాడు.

ఇవాళ సూరిగాడి మనసు గాలిలో తేలిపోతుంది. ఏవేవో రంగురంగుల దృశ్యాలు వాడి కళ్ళముందు కనిపిస్తున్నాయి.

అవేల్టికి మూడురోజులై తను ఇంటి ఛాయలకే వెళ్ళలేదని, రామి తనమీద కారాలూ మిరియాలూ నూరుతూంటుందనీ, ఆర్నెల్లి కూతురు లక్ష్మికి, తను వెళ్ళేటప్పటికి వంట్లో నలతగా వుండేనని ..ఇవేవీ గుర్తు రావడంలేదు వాడికి.

భోగాపురం రోడ్డు కూలిపనికి తను రామికి చెప్పకుండా వెళ్ళినట్టుగాని, దొరికిన కూలి డబ్బుల్లో తను తినగా, తాగ్గా ఇంకా మిగిలినవి మూడంటే మూడే రూపాయలని గానికూడా వాడికి జ్ఞాపకంలేదు.

గడచిన రోజుల సంఘటనలు వాడిలో తిష్టవేసుకూర్చున్నాయి, తలలో నరాలు జివ్ మంటున్నాయి. శరీరం వేడిగా పొగలూ సెగలూ కక్కుతోంది.

భోగాపురం వూరిచివర సత్రం అరుగుమీద పైవూరి నుండి వచ్చిన కూలీలు కొంతమంది వున్నారు. అందులో ఆడకూలీలుకూడా వున్నారు. వారి వెంట వారి మొగుళ్లుగాని, అన్నదమ్ములుగాని, ముసిలమ్మలుగాని ఎవరో ఒకరు వున్నారు.

అలా ఎవరితోడూ లేంది, ఇంకా పైలా పచ్చీసుగా తిరుగుతున్నది, చేపకళ్ల చిన్నదీ, ముదురుపసుపురంగు ఛాయగలదీ అయిన పార్వతి మహామిడిసిపోతోంది.

'ఏటా పొగ్రం...మహా మిడిసిపోతున్నావ్. ఒక్క గుమ్మా ఇచ్చావంటే... సెగసెగ...ఒయ్యారాలుపోక. ఎత్తు...ఆ తట్టెత్తే గుంటా ..' మేస్త్రీ సుబ్బయ్య మాటలు సూరిగాడికి బాధ కలిగించాయి.

'ఆ మేస్త్రీగాడి సంగతి తనకి తెలదా? భయపెట్టొ బతిమాలో, ఆ నయ్యాల ఎందరాడకూలీల్ని నాశనం చేసుకోలేదు? ఆడికీగుంట దక్కనీకూడదు—'అనుకున్నాడు కసిగా.

'మేస్త్రీకి, ఈ స్త్రీ దక్కనివ్వకూడదు—'అని అనుకొని మాత్రమే వూరుకుంటే ఫరవాలేదు. గాని, వాడు మనసులో 'నా నోమూపు సూడాల' అనికూడా అనుకున్నాడు

సాయంత్రం ఓ సుక్కేసుకుని, సత్రం అరుగుమీద బీడీ కాల్చుకుంటూ, లొల్లాయి గీతాలు పాడుతూంటే, పార్వతి కళ్ళముందు మెదిలింది.

'గాందుంప తెగ... ఈ రాత్రి అనూపానూ సూసి, పార్వతిని...'మ రాలోచించలేక ఆగిపోయాడు.

కూలీలకు అన్నం సప్లయిచేసే అప్పాయమ్మ దగ్గరకెళ్లి కోడికుర్మా చేయించుకుని, కడుపునిండా మెక్కి ఘాటైన కరింబీడి ముట్టించి, దమ్ములాగుతూ, అరుగుచేరాడు.

రాత్రి తొమ్మిదైంది. చల్లగాలి మా పసందుగా

వేస్తోంది. సత్రం అరుగుమీద పంచాయతీ వీధిదీపం వెలుగు మసగ్గా పడుతోంది.

జగమంతా అలసి సొలసి పనిచేసిన కూలీలు వొళ్ళు మరచి నిద్రపోతున్నారు.

ముసలిముండ వొరాల్కి అంటిపెట్టుకుని పార్వతి పడుకునుంది.

గాలికి గుండెలమీద పైట అలలు సృష్టిస్తోంది. కట్టుకున్న ఒంటిపొర చీర, మోకాళ్లు దాటి, మరీమీదకు పోవడానికి సిగ్గులొలకబోస్తోంది. ముఖంమీద చెదిరిన జుట్టు, అడ్డూ అపూ లేకుండా ఒకటే డాన్స్ చేస్తోంది. జాకెట్టులేని బుజాలమీద పడ్డ వెన్నెల, సన్నగా జారిపోయి, పైటవెనక, చెంగుచెంగున ఆడుకుంటోంది. వున్నట్టుండి, ఇట్నుండటు తిరిగిన పార్వతి విశాలమైన వీపు, వెన్నెల్లో తనువు ఆరబోసినట్టు మెరసిపోతోంది.

నూరిగాడి మనసు పురకలు వేసింది. మెల్లగా లేచి అడుగులో అడుగేసుకుంటూ పార్వతిని సమీపించబోయాడు.

ఇంతలో ఏదో కొంప మునిగిపోయినట్లు, ఆ ముసలి వరదు వొరాలు తీస్తూ—

'గుంటా—కాస్త నెగే. గొంతు కార్చుకపోతంది గాని ఎక్కడెట్టినావ్ నీళ్లు...' అడిగింది.

బదకంగా ఒళ్లు విరుచుకుంటూ, చెదరని పమిట చెదిరేట్టు సర్దుకుంటూ—

'అబ్బ...ఏంటే ముసిలీ...మంచినిద్ర చెడగొట్టినావుగందే. ఆవొరట్టినాను తాగిరా...' అంది లేచికూర్చుంటూ, చిరాగ్గా అటూ ఇటూ చూస్తూ.

గబుక్కున నూరిగాడు తప్పుకుని, తన పక్కమీద కెళ్ళి చేరబడ్డాడు.

నిద్ర పోతున్నట్టు నటిస్తూ. కళ్లు మిటకరిస్తూ, గుటకలు మింగుతూ, ఆ వెలుగు చీకట్లలో, పార్వతి అందాలు జుర్రుకుంటూ పడుకున్నాడు.

వొరాలు వచ్చాక, పార్వతి పడుకుంది. వొరాలు మరడేంబుద్ధో ఏవోగాని, మంద్ర మంద్రంగా—'మందాలోడో ఓరి మాయా లోడా...మావా రారో...గోపి సిన్నవోడా—' అంటూ పాటలు మొదలుపెట్టింది.


'ఇక నీరాత్రికి ఏం సిక్కుద్దిలే. మాయదారి ముసలి ముండకి ఇదేం పోయికాలం? అర్ధరాత్రప్పుడు అప్పలమ్మ గీతాలు...' అని విసుక్కుంటూ, పట్టని నిద్రని చేపట్టడానికి వృథాప్రయత్నం చేశాడు నూరిగాడు.

మగత నిద్ర, అందులో కల, కలంతా పార్వతే.


ELLEN


ఎలెన్ మోటార్లు మరియు పంపులు

ఆంధ్రప్రభుత్వముచే అధికారము పొందియున్నది.



*Manufacturers of:*

Single Phase Motors. 3 Phase Motors. Centrifugal Pumps. Domestic Pumps. Domestic Mono Blocks and Jet Pumps. JetMono Blocks.



for Particulars

**ELLEN INDUSTRIES**

Peelamedu : : Coimbatore-4

__________ : బ్రాంచి : __________

ఎలెన్ ఇండస్ట్రీస్

7-8-177, ఘన్‌మండి

సికిందరాబాదు-3 (ఎ. పి.)

వాళ్ళంతా కదిలిపోయేలా ఒకటే నవ్వు. ఆ నవ్వులో, కదిలే గుండెల్ని చూసి లొట్టలు వేశాడు సూరిగాడు.

తెల్లవారుఝామున మెలకువ వచ్చింది. అప్పటికే చాలామంది లేచి, ఏటి కెళ్ళిపోయారు. బద్ధకంగా కళ్లు నులుపుకుంటూ తనూ లేచాడు.

'ఒచ్చి మూడ్రోజులైంది కదా...ఇక్కడా అక్కడా కదేడవడం ఎందుకూ? ఇయ్యాల పనయ్యాక, ఓసారిపాలెం ఎల్తే రావిని సూసినట్టుంటది. బులుపు తీరినట్టూ వుంటది...' అనుకున్నాడు తియ్యగా.

......ఇవన్నీ మరోసారి కళ్ళముందు మెదలగానే వాడిలో కోర్కెలు కోరలు చాచి, దారులుతీరి, దారులు చాచి, నిలుచున్నాయి. ప్రభుత్వంవారి నిషా పూర్తిగా దిగకపోయినా, ఇల్లు మాత్రం తొందరగానే గుర్తించాడు.

నడిరాత్రి గడిచింది. అంతవరకూ ఏమీ తినకపోయినా వాడికి ఆకలేం వెయ్యడంలేదు. వాడి గుండెల్లో ఆకలి తీరాలంటే కావల్సింది__వేరే వుంది.

ఓరగా వేసివున్న గుడిసె తలుపు అతి సులువుగా తీసి లోపల అడుగుపెట్టాడు.

కిరసనాయిల్ బుడ్డి దీపపు వెలుగు అతిపల్చగా పరుచుకుంది గుడిసెలో.

అంటిపెట్టుకుని పడుకున్న అత్మ్కకి పాలిస్తూ అలాగే నిద్రపోతోంది రామి.

రామిని చూడగానే పార్వతి మదిలో మెరిసింది సూరిగాడికి.

రామి నలుపైతేనేం? దాని ముఖంలో కళ ఎంతమందికి రావాలి? దాని యవ్వనంలో బిగువు ఎందరాడవాళ్ళకి వుంటుంది.

కుడి రొమ్ము నోట్లో పెట్టుకుని, అత్మ్కకూడా నిద్ర పోతోంది.


మెల్లగా రామిని లేపాలి. అత్మ్క లేవకుండా లేపాలి. ఆతర్వాత ఇద్దరూ సరదాగా......

గుడిసె తలుపు లోపల అడ్డకర్ర తగిలించి మెల్లిగా వొంగొని రామిని తట్టిలేపాడు.

తుళ్లిపడి లేచింది రామి గాభరాగా _'ఎవుళ్లు... ఆ...ఎవురదీ__'అంది.

'ష్...ఎర్రిముఖవా... నా నేనే...సూరిగాణ్ణి నేను' అన్నాడు.

(తరువాయి 79 పేజీలో)



(13వ పేజీ తరువాయి)

'అబ్బ...సుక్కుట్రా మావా. పేణాలు ఎగిరిపోనా యిసుకలో నీ జిమ్మడ. ఏటా దొంగ బతుకు? అసిలింతికి ఎలగొచ్చినవ్ నోపలికి...'

'అంతేలే సువ్వోళ్లు మరిసి, తలుపు సేతేసి తొంగో. దొంగోడొచ్చి సొరబడ్డా ఇంతేకదా... సెగుసెగు...'

లక్ష్మి కొద్దిగా మూలిగి ఇటునుండటు తిరిగి పడుకుంది; నోరు చప్పరిస్తూ కుర్రగుంట. ఇంకా నోట్లో అమృతభాండం వుందనే అనుకుంటోంది.

రామి పూర్తిగా తెలివి తెచ్చుకుని లేచి, గోడవార నున్న నక్కిమంచం వేసింది, దానిమీద చిరిగిన గోనె పరిచింది. ఓ చిన్నపీట తలగడగా వేసింది.

'సగు మరి. కూడేదన్నా తినేదుందా? తినే వొచ్చినావా? తాగొచ్చినావని వోసనే సెప్తందిలే...ఏదో తొందరగా సెప్పురి. మాద్రోలై ఐపు నేవుకదా, ఏటై పోనా లివతలోళ్లు? ఈగుంటకినూ స్తే సువ్వెళ్లిసితాన్నుండి రోగం ఎక్కువైపోనాంది. ఆ తరపతి బాబేడో సుండి లిచ్చినాడు మాద్రాపాలుచ్చుకోని. ఆ నీళ్ళబింక సేదూ అదుంచి ఐదు రూపాయ్తెచ్చినాను. ఇక్కడోళ్లు ఎలగ సపరసే ద్యాసే నీకు నేదుగదా...' సాగదీస్తూ, రామి మాట్లాడుతోంది.


నూరిగాడు రామివేపే చూస్తున్నాడు. గానీ, దాని మాటలేవీ వాడి చెవులకి ఎక్కటంలేదు. దాని రూపం, వాడిలో కోర్కెల దీపం వెలిగిస్తోంది.

మంచంమీద శరీరాన్ని చేరేస్తూ—'కూడూ వద్దు పాడూ వద్దుగానీ, నువ్విలాగ రమ్మే..'అన్నాడు.

'అ...బాగుంది సరసం. పిల్లదానికి వొళ్లు తెలీకుండా జొరం కాస్తంది. ఈ రోజంతా పేణాలు గుప్పెట్లోపెట్టుకుని కూకున్నాను. ఏదో మహమ్మారాజువి వొచ్చినావు. మరే ఏసాలూ ఎయ్యకుండా తొంగో. పిల్లది ఒకరైతే భయపడద్ది...' అంటూ, తిరిగి తన చిరుగుల చాపమీదకు పోయి, లక్ష్మిని దగ్గరకు తీసుకుంది రామి.

శివరామ్

పిండి రుబ్బే యంత్రములు, హోటళ్ళకూ, ఇంటిపనికీ అతి ఉపయోగకరమైనది.




*

- నిశ్శబ్దమైన పరుగు
- చిరకాల మన్నిక
- ఖర్చులో తక్కువ
- శ్రమవుండదు


*

"శివరామ్"

3 ఫేస్ ఎలెక్ట్రిక్ మోటారులు.



మరియు సెంట్రిఫ్యూగల్ పంపులు.



: వివరాలకు :

Phone : 35291
SIVARAM ENGINEERING WORKS
Patel Road, : : Coimbatore-9

*Madras Branch:—*
Phone: 29725
No. 94, Arminian Street,
MADRAS-1.

'ఛ... ఈ ఆడముండ లెప్పుడూ ఇంతే. కొండంత ఆశతో వస్తే, సంకటాలు వచ్చిపడతాయి. ఏం పర్లేదు. ఇనగరాతో...' మంచం దిగి, మెల్లగా రామిసరసన చేరుతూ అన్నాడు.

'ఏం మనిషివయ్యా నువ్వు. పిల్లదానికి పేణాలుమీద కొస్తే, నీక పెళ్లాం కావల్సొచ్చిందా? బుద్ధిగా తొంగో పిల్లన్నూసావా? సుక్కట్లో పేణా లెట్టుగుని ఎల్లాగుందో...'

అత్మిలోకి చూశాడు సూరిగాడు. పిల్లది పుల్లయిపోయింది. గుండులావుండే పిల్ల గుండుసూదిలా అయిపోయింది. ఈ మూన్నాళ్లకే. ముఖంలో కళలేదు.

'ముండేసిసావు గదటే. తగ్గుద్దిలే...'

ఏం తగ్గుద్దో—ఏం నోకమో. నాక మాత్రం మా కెంగగుంది. పోలేరమ్మకి కోడిసేస్తానని మొక్కన్నాను. పోనీ.. ఓ పన్సెయ్యరాదూ...రాత్రయితేనేం? ఓ సారిప్పుడే ఎల్లి ఆ శతపతిబాబుని కలిసిరారాదూ? నేపోతే పిల్లదాన్ని బుజాన్నెనుకుని ఇద్దరం ఎల్లొద్దాం. నెగకూడదూ—' బతిమాల్తున్నట్టు అంది రామి.

*WISH YOU HAPPY DEEPAVALI*

USE
ALWAYS

R.K.S. KNITTINGS
TIRUPUR

R. K. S. BANIANS.

: MFGRS :

R. K. S. KNITTINGS
9/12, N. H. S. ROAD : : TIRUPUR-1.

'తెల్లార్నాక తీసికెళ్దాం లాయే. అద్దరాత్రప్పుడేటి తొందర? మొక్కున్నావు గదా. తగ్గిపోద్దిలే—పిల్లది లేవకుండానే... ఇట్రాయే—' జబ్బపట్టుక లాగేడు రామిని.

రామి విదిల్చికొట్టింది, రానని మొరాయించింది. పిల్ల దానికి ఇలావుండగా, ఇలాంటి పన్లు కూడదంది. తప్పంది, తిట్టింది.

రామి ఇలా అంటున్నకొద్దీ సూరిగాడిలో కోర్కె అవధులు దాటింది. పచ్చని పార్వతి. నువ్వొచ్చని రామి ఇద్దరూ ఒకేరూపంలో వాణ్ని వివశుణ్ని చేశారు.

బలవంతాన రామిని మంచంమీదకు లాక్కెళ్లాడు. అయిష్టంగా అటుతిరిగి పడుకుంది అది.

మధ్యలో అత్మి మూలుగుతూ కదిలింది. పలచని ఆ వెలుగులో చంటిది చిరిగిన చొక్కాలా, విరిగిన కుండ ముక్కలా కనిపించసాగింది.

మంచంమీద మన్మథుడు రాజ్యమేలేస్తున్నాడు. సూరిగాడి కోర్కెల గుర్రాలు కళ్లెంలేకుండా ఆనందపు టందుల్లోకి పరుగులు పెడుతున్నాయి.

మధ్యలో రామి రెండుమూడుసార్లు సూరిగాణ్ని విడిపించుకుందుకి ప్రయత్నించింది. గానీ, వాడి బలమైన బాహుబంధాల్లో, ఆఫ్టరాల్ - ఆడది, రామి బలమెంత?

'నీ జిమ్మడ - పిల్లది గొంతెండి సస్తదిరా...పాపం సుట్టుకుంటదిరా...నన్నొగ్గరా...' ఇలా చాలాసార్లంది రామి.

గానీ, రామి ఓడిపోయింది.

తాము మొగుడూ పెళ్లాలనె అయినా, ఇవాళ సూరిగాడి ప్రవర్తన రాక్షసంగా కనిపించింది రామికి. ఆమె మాతృప్రేమ, వాడి కామోద్రేకంలో దగ్ధమైపోయింది. మాపులేకుండా కలిసిపోయింది.

అలిసి నిద్రిస్తున్న సూరిగాణ్ని విడిపించుకుని, మెల్లగా లేచి, చీర సర్దుకొని, అత్మి దగ్గరకు పరుగెత్తింది రామి.

'నాయమ్మో — నాతల్లీ — పాపిష్టిదాన్ని—గొంతుకెంత ఎండిపోయిందో నాయమ్మకి—' అంటూ అత్మిని గుండెల కదుముకోబోయింది.

అత్మి ముక్కుదగ్గరా, కండ్లదగ్గరా చీమలు బారులు తీరివున్నాయి. శరీరం కర్రగట్టి వుంది. నోరు తెరిచివుంది.

'ఓలమ్మో— నాతల్లో— ఎలిపోనాది దేవుడో—నా బంగారి ఎలిపోనాది భగమంతుడో—'గుండెలు బాదుకుంటూ బావురుమంది రామి.

మెల్లిగా కళ్లు తెరుస్తూ లేచాడు సూరిగాడు. వాడి నిషా వదిలిపోయింది.